జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 21 జూన్ 2025 పేజీలు : 10



## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వర ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

## మూసెల్ల కోటా... అక్రమాల బాట...!




బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న పిడిఎస్ బియ్యం.. డీలర్లే దళారులుగా మారుతున్నారా...?

వేములపల్లి లో 30క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

పేదవారి కడుపులు నింపేందుకు.... బ్లాక్ దందా జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కూడా అక్రమమార్గం పడుతూ... దళారులు, బ్లాక్ దందారాయుళ్ల జేబులు నింపుతున్నాయనే ఆరోపణలు ఇటీవల ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి... అవి నిజమే అన్నట్లుగా అక్కడక్కడ పిడిఎస్ బియ్యం ను అక్రమంగా నిలువచేసిన, తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఈనెల ప్రభుత్వం ఏకంగా మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేస్తుండటంతో... అక్రమార్కుల పంట పండినట్లు అయిందని,

## జాతి గర్వించే మహనీయులు బాబు జగ్జీవన్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

35 ఏండ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ

మంద కృష్ణకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం

పసునూరులో ఎమ్మెల్యే మందుల సామెల్, మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా మహనీయుల విగ్రహావిష్కరణ

తన స్వాగతం పలికిన పసునూరు గ్రామ ప్రజలు

ఆటపాటలతో ఉర్రూతలూగించిన బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దే రామ నరసయ్య



## గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకోవాలి

సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా లేకపోవడం వల్ల శిశు మరణాలు సంభవించేందుకు అవకాశాలు ఉంటాయి

గ్రామీణ ప్రాంత మహిళల్లో వీటి పట్ల అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## కలెక్టర్ దత్తత విద్యార్థి భరత్ చంద్రకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పదవ తరగతిలో దత్తత తీసుకున్న విద్యార్థి దేవరకొండ భరత్ చంద్రచారికి శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం లభించింది.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు

కోదాడలో అంబరాలను అంటిన సంబరాలు రోగులకు పండ్లు పంపిణీలు

**కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుల



కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు, కొనతం శ్రీనివాసరెడ్డి, బాగ్దాద్, యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ, నెమ్మది దేవమని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణం పొందిన గుజ్జ బిఆర్ఎస్ కార్యకర్త జమ్మి నరసింహ

పదివేల రూపాయల ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ గ్రామ శాఖ

సంస్థాన్ నారాయణపురం,

**జూన్ 20, (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ కార్యకర్త జమ్మి నర్సింహ మృతి పార్టీకి తీరని లోటని గుజ్జ గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, మాజీ సర్పంచ్ మైళా యాదవరెడ్డి లు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన జమ్మి నరసింహ అకాల మృతి చెందడంతో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం అంత్యక్రియలకు హాజరై అతని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య, యాదవ రెడ్డి లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా జమ్మి నరసింహ పని చేశాడన్నారు. జమ్మి నరసింహ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు రాచకొండ రాజు, సింగిల్విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల చిరంజీవి, మాజీ వార్డు సభ్యుడు గంట గోపాల్, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మల ప్రవీణ్, మండల



అధ్యక్షుడు పగిలి శ్రీకాంత్, సీనియర్ నాయకులు బొల్లం ఎల్లయ్య, చిన్నోజు నరసింహ చారి, ఏర్పుల గాలయ్య, గంగాదేవి నరసింహ, దూడ అంజిరెడ్డి, ఉప్పలపల్లి యాదయ్య, మంగ శంకరయ్య, మేకల యాదయ్య, బొల్లం ముత్యాలు, షేక్ సయ్యద్ అలీ, జమ్మి చిన్న నరసింహ, అనంతల పెంటయ్య, జెమి నరేష్, చాపల రాకేష్, చాపల రవిశంకర్, గంగదేవి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం





ఘనంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి

**కోదాడ టౌన్, జూన్ 20 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వర ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గణపవరం గ్రామంలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి రెండు రహదారులు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమయ్యాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీలు క్లీన్ స్వీప్ చేసి ఎంపీపీని కైవసం చేసుకుంటామని దిమా వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లతోనే కోదాడ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాలలో కోట్ల రూపాయల తోటి రహదారులను ఏర్పాటు చేశారని తెలిపారు. ముందుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకు నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, శేషు,అమర్నేని వెంకటేశ్వరావు,లక్కి వెంకటయ్య,అంబేద్కర్, బెంజమిన్, నారపు రెడ్డి, సుమన్ రెడ్డి, శరభయ్య, బాబ్జీ,గ్రామశాఖ నాగ ప్రసాద్,లతీఫ్,బండి చిన కోటయ్య,యూత్ అధ్యక్షులు వెంకట నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తారక్ నాథ్ సేవలు చిరస్మరణీయం

ఘనంగా ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆవిర్భావ దినోత్సవం



**కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తారక్ నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు బ్యాంకు ఉద్యోగులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ ఎస్బిఐ బ్యాంకులో తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనాధ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల తారకనాథ్ రాజీ లేని పోరాటం చేశారని వారు చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, వెంకటరత్నం,చిట్టిబాబు, షరీఫ్,సూర్యా, దేవదాసు, శైలజ, సౌజన్య, సాయి శ్రీ,నందన రెడ్డి, పవన్ శర్మ,ఉమామహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

: తుమ్మల వీరారెడ్డి



**చిట్యాల జూన్ 20(ప్రజా జ్యోతి)బీ** రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా,మేకల లింగయ్య స్మారక భవనంలో శుక్రవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జీవో నెం 7 ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమ పారదర్శకత ను నిరూపించుకోవాలని కోరారు. ఇండ్ల లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీ లు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, వాటిని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేసి, బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల పంపిణీ లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతలు వహించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసిన్ద వస్తుందని ఆయన హెచ్చరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు అరూరి శ్రీను,ఐతరాజు నర్సింహా,కల్లూరి కుమారస్వామి,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, పంది నరేష్, మెట్టు నర్సింహ, గుడిసె లక్ష్మినారాయణ, కందగట్ల గణేష్, కోనేటి రాములు,నకిరేకంటి రాములు మాదరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దత్తత విద్యార్థి భరత్ చంద్రకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం

విద్యార్థి భరత్ చంద్ర ను చదివించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

సంస్థాన్ నారాయణపురం,

**జూన్ 20, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పదవ తరగతిలో దత్తత తీసుకున్న విద్యార్థి దేవరకొండ భరత్ చంద్రచారికి శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం లభించింది. సంస్థాన్ నారాయణపురం మండలం సేరిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి భరత్ చంద్ర చారి ని పదవ తరగతిలో కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకొని చదివించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పదవ తరగతి చదువు మానేసే స్థితికి చేరిన విద్యార్థి దేవరకొండ భరత్ చంద్ర చారిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇంటికి వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న భరత్ చంద్ర చారి పదవ తరగతి చదువుకోవాలని అందుకు కావలసిన ఆర్థిక సహాయం ప్రతినెల 5000 వారి కుటుంబానికి అందజేసి పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించారు. చదువు మానేసే దశలో ఉన్న భరత్ చంద్ర కలెక్టర్ ప్రోత్సాహంతో



పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆ సమయంలోను కలెక్టర్ ఇంటికి వెళ్లి భరత్ చంద్ర ను అభినందించి మరింత ముందుకు వెళ్లాలని ప్రోత్సహించారు. కలెక్టర్ ప్రోత్సాహంతో పదవ తరగతి పాసైన భరత్ చంద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం తీసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థి భరత్ చంద్ర ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాలు,

న్యాయస్థానాలలో విచారణలో ఉన్న సివిల్ కేసులలో జోక్యం చేసుకోకూడదు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న సివిల్ కేసుల్లో పంచాయతీ కార్యదర్శులు జోక్యం చేసుకోకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ఒక వేళ ఎవరైనా పంచాయతీ కార్యదర్శి ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాల్లో, ముఖ్యంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొన్ని సందర్భాల్లో, న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగానే పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద స్థలాల్లో /ఇళ్లలో ఇంటి నంబర్లు కేటాయించడం లేదా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామస్థాయిలో న్యాయపరమైన సంక్లిష్టతలు పెరిగి, వివాదాలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు అనధికారికమైనవిగా, పరిపాలనా హోదాకు అతీతమైనవిగా పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇవి న్యాయ ప్రక్రియలకు భంగం కలిగించడమే కాకుండా, పంచాయతీరాజ్ శాఖకు, జిల్లా యంత్రాంగాయానికి అనవసరమైన న్యాయ పరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నాయని, అలాగే



ప్రజలనుండి విమర్శలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. అందువల్ల పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద ప్రాంతాల్లో / ఇళ్లలో లేదా లిటిగేషన్ ఉన్న సందర్భాల్లో ఇంటి నంబర్లు లేదా ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఇలాంటి అనధికారిక చర్యలను జిల్లా యంత్రాంగం ఇకపై సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంపై ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు పై సూచనల పై పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

# కార్గిల్ వీరుడు గోపయ్య దేశం కోసం చేసే సేవలు మరువలేనివి

**కోదాడ టౌన్ ,జూన్ 20 (ప్రజా జ్యోతి):** కార్గిల్ వీరుడు నాయక్ గోపయ్య దేశం కోసం చేసిన సేవలు మరువలేని అని ఆర్మీ ఆఫీసర్లు అవల్దార్ రమేష్ రెడ్డి, అవల్దార్ కింగ్ ఆల్ లక్ష్మణ్, సుబేదార్ పనాంజి, అహల్దార్ సయ్యాజి లు అన్నారు.ఐ వి ఓ సూర్యపేట జిల్లా ఆధ్వర్యంలో కోదాడలో నాయక్ గోపయ్య 1999 కార్గిల్ యుద్ధ వీరుడు భారత ప్రభుత్వం తరపున వీరమరణం పొందిన నాయక్ గోపయ్యకు ఢిల్లీ ఆర్మీ హెడ్ నుంచి అవార్డునుగోపయ్య భార్య వీరనారి శారదకు శుక్రవారం అందించారు. గూండా మధుసూదన రావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పైడిమర్రి సత్యబాబు,



ఎంఈఓ సలీం షరీఫ్, మెటల్స్ పై ఉపేందర్ రావ్, కే వెంకన్న, జే వెంకన్న, ఐ వి ఓ యూత్ కమిటీ సెక్రటరీ నవీన్ గోవింద్, జగనీ ప్రసాద్, రహీం, భరత్, కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న సభ్యులకు సంఘం అండగా ఉంటుంది

బడే బాబు మృతి బాధాకరం



**కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలో పండ్ల వ్యాపారస్తుడు షేక్ బడే బాబు అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. కాగా ఈరోజు వారి నివాసానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి వెళ్లి బడే బాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, బాబా, సున్ని, శేషు, నరసింహారావు, కరుణ, తాజ్ బాబా, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి మంత్రి ఉత్తమ్

ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ



**కోదాడ టౌన్, జూన్ 20 ( ప్రజా జ్యోతి):** నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరితపించే వ్యక్తి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అని ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారులు సంఘం అధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం రాయపూడి హిమబిందు జ్ఞాపకార్థం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని సిపిఎస్ ఎంఆర్ఎఫ్ పాఠశాలలోని పేద ముస్లిం మైనార్టీ విద్యార్థులకు గ్లాసులు స్వీట్లు పంపిణీ చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉత్తమ్ దంపతుల కృషి అభినందనీయమన్నారు. గడచిన కొన్ని నెలలలోనే కోదాడ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అది కేవలం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితోనే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి సాత్విక్ సింధు శ్రీకాకుళం బ్రహ్మం వంగవీటి ఉదయ్, ప్రధానోపాధ్యాయులు యాదా శ్రీనివాసరావు వెంకటేశ్వర రెడ్డి నాగమణి హేమ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలి





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** చండూరు మండల కేంద్రంలో చేపట్టిన భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలో భవిత కేంద్రం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పి హెచ్ సి లోని ఓ పి,ఏ ఎన్ సి రిజిస్టర్ లను, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వచ్చిన కేసులు, ఆస్పత్రి నుండి ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల వివరాలు పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై చర్చించారు. పీహెచ్ సి పరిధిలో ఎలాంటి మాతా, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీస్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ,ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రల పంపిణీ వంటివి చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి లతో కలిసి ఏరియా ఆస్పత్రి కోసం చండూరు పెట్రోల్ పంపు పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. నాలుగైదు రోజుల్లో పనులు పూర్తిచేసి అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతే కాక కేంద్రంలోని ప్రత్యేక అవసరాలున్న పిల్లలను పరిశీలించారు.పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్ లో నిర్వహిస్తుండగా, 2 రోజుల్లో రేకుల షెడ్ నుండి పిల్లలను పక్కా భవనంలోకి మార్చాలని తహసిల్దార్ లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం,






అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రావాలి

అవసరమైన సహాయ, సహకారాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన సహాయ, సహకారాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టిటిడిసి కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త సహకారంతో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి, పరిశ్రమల యూనిట్ ల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ఒక్కొక్కరుగా కాకుండా, ఒక సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి సంఘాలుగా ఏర్పాటై వివిధ రకాల యూనిట్ల తో పరిశ్రమల ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే రుణాలతో పాటు, వ్యాపార నిర్వహణకు అవసరమైన మెళకువలు, పరిజ్ఞానాన్ని ఆయా సంస్థల ద్వారా అందించడమే కాకుండా పూర్తి సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇదివరకే అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నందున వాటికి మార్కెటింగ్, బ్రాండింగ్ తో పాటు, ఏ ప్రాంతంలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం వస్తుందో, లాభసాటిగా ఉంటుందో అన్న విషయాలను అలీప్ సంస్థ తో పాటు, వివిధ రకాల కంపెనీల సహకారాన్ని తీసుకొని వారికి తోడ్పాటును అందించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిద్వారా మహిళలే సొంతంగా ఒక కంపెనీని ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగవచ్చని ఆమె సూచించారు. అందువల్ల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన వ్యాపారాలు, యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏపీ డి శ్రవణ్ కుమార్ ,అలీప్ సంస్థ సెక్రటరీ పద్మజ, కమిటీ సభ్యురాలు పద్మావతి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మీ ప్రియ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలి

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

ఎస్ ఆర్ ఎం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి




**కోదాడ టౌన్ ,జూన్ 20 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలని యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు అని ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ఎస్ ఆర్ ఎమ్ సంకల్ప్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యం కోసం యోగా ను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శారీరక మానసిక వికాసానికి యోగ అత్యుత్తమమైనదన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయించారు.

# సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**నేరేడుచర్ల జూన్ 20 (ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండలం, సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు జులై 7న వార్షికోత్సవం సందర్భముగా అన్ని గ్రామ మండలాల్లో నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేసి జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ 31 సంవత్సరాల అయినందున అదే రోజున జాతి అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఏబిసిడి వర్గీకరణ మాదిగ జాతికి అంకితం చేస్తూ రాజ్యాధికారం కలను సాధించుటకు అన్ని కులాలను ఏకం చేసి పోరాడాలని పిలుపునిస్తూ నేరేడుచర్ల మండల ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెద్దపంగా . కరుణాకర్ మాదిగ,ఉపాధ్యక్షుడు నకరికంటి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పాల్వాయి వెంకన్న,అధికార ప్రతినిధి పెద్దపంగా వంశీ,కార్యదర్శి పాలవాయి ఆదిత్య,సహాయ కార్యదర్శిగా దోరెపల్లి వెంకన్న,ఎంఎస్ పి గ్రామ అధ్యక్షులు పాల్వాయి ఉదయ్ కుమార్, వంశి, ఆదిత్య, రాజేస్, వెంకన్న, సాగర్, చార్లీస్, నాగరాజు, ప్రవీణ్, సులేమాన్, సంజయ్ కుమార్, విజయ్, కరుణాకర్ , చింటూ, విజయ్, జక్కర్, చిన్ని, దోరెపల్లి వెంకన్న, దయాకర్, పెద్దపంగా భార్గవ్, నందిపాటి రాజేష్, పాల్వాయి సంజయ్ కుమార్, సన్నీ పాల్గొనడం జరిగింది.

# విద్యార్థినీలు లక్ష్య సాధనకు కృషి చేయాలి





భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

భవిష్యత్తులో సమాజంలో ఒక ఉన్నత స్థానంలో నిలుస్తారని, అందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సంవత్సరం కళాశాలలో నూతన ప్రవేశాలు, ఇదివరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను, ఇటీవల కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులు, ఇతర అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ సుధారాణి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఏ పాఠశాల నుండి వచ్చారని....? పదవ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయని......? జీవితంలో మీ ఆశయాలు ఏంటని.....? అందుకు ఎలా కష్టపడుతున్నారని....? అడుగుతూనే ఇంజనీరింగ్ లో మంచి కోర్సులు సంపాదించేందుకు ,అలాగే భవిష్యత్తులో మంచి మంచి కంపెనీలలో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన మెళకువలను గురించి తెలిపారు. ఒక మంచి ఇంజనీర్ కావాలంటే చేయాల్సిన పనులను, అలాగే మంచి డాక్టర్ అయ్యేందుకు చదువులో ఎలాంటి పద్ధతులు అవలంబించాలో సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేస్తూ ఇంటర్ స్థాయిలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో సమాజంలో ఒక ఉన్నత స్థానంలో నిలుస్తారని, అందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలకు డిక్షనరీ లను పంపిణీ చేశారు. కళాశాలలో ఖాళీ స్థలంలో విద్యార్థినిలు ఉదయం, సాయంత్రం వేలల్లో చదువుకునేందుకు, వేచి ఉండేందుకు గాను షెడ్ నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి తో పాటు, అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి గారి రెడ్డి గారితోనే అభివృద్ధి సాధ్యం

మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ..



**నడిగూడెం, జూన్ 20 ,ప్రజా జ్యోతి:** మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు శుక్రవారం భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ నీతి నిజాయితీగా అవినీతి లేకుండా 30 సంవత్సరాల నుండి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలే వారి కుటుంబ సభ్యులుగా భావించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారిదేనని అన్నారు నియోజకవర్గంలో మండలాల్లో అన్ని గ్రామాలలో రోడ్లు మౌలిక సదుపాయాలు లకు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి తాగునీరు సాగునీరు రోడ్లు గ్రామాలలో మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు ఇందిరమ్మ ఇల్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు గత పాలన లో దోపిడీ బెదిరింపులు రాజకీయాలు చేశారని ఇప్పుడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వచ్చిన తర్వాత కోదాడ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా వ్యాపారాలు ఉద్యోగాలు చేసుకుంటూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నివసిస్తున్నారన్నారు అభివృద్ధి అంటే ఉత్తములు ఉత్తములు అంటే అభివృద్ధిని నినాదించారు నిస్వార్థంగా అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ పల్లపు శ్రీను గుండు లింగరాజు నాగరాజు వల్లపు శ్రీను గోపాల్ శ్రీను భూపాల్ శ్రీరామ్ సామాద్ శ్రీకాంత్ నాగభూషణం మౌలానా వీరబాబు మురళి రాము దినేష్ విజయ్ శ్రీను సాయిలు రామాచారి చైతన్య తదితరులు ఉన్నారు

## చింతపల్లి మండలంలోని నల్లమట్టి నయాదదా

రాత్రి పగలు తేడా లేకుండా మట్టి రవాణా

రోడ్లు పాడవుతున్నాయంటు పలు గ్రామస్తుల ఆందోళన



**చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి)**ఇప్పటికే చింతపల్లి మండలం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతుంది ఇటుక బట్టీలకు మట్టిని తరలించాలంటే అనుమతులు తప్పనిసరి ఉండాలి. మట్టిని తరలించే ముందు ఇటుక బట్టీల నాలకు సంబంధించిన తీసుకొని వాహనాలకు వే బిల్లు పత్రాలు ఉంచుకొని మట్టి తరలించాలి.అయితే గోరంత అనుమతులతో కొండంత తోవ్వకాలు చేస్తూ నసర్లపల్లి, తీర్మలాపురం గ్రామాల్లో ఉన్నటువంటి ఇటుక బట్టీలకు వందల కొద్దీ తిప్పర్లతో మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం సంబంధం లేకుండా చూస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.తిప్పట్ల రాకపోకలతో నసర్లపల్లి గ్రామం నుండి పోయే తీర్మలాపురం,ఉప్పరపల్లి,నెల్వలపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో ఆయా గ్రామాల ప్రజలు మా గ్రామాలకు వచ్చే రోడ్డును కాపాడలని అధికారులతో పాటు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. దేవరకొండ పర్వతాలు చెరువు నుండి వంద్రు నల్లమట్టిని అనుమతుల పేరుతో జోరుగా మట్టి తరలిస్తున్నారు. తిప్పర్ల ద్వార అధిక లోడు నల్లమట్టితో సాగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారి జోరుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే చింతపల్లి మండలంలోని ఇటుక బట్టలకు సంబంధించి విషయం హాట్ టాపిక్ గా మారింది.గత ప్రభుత్వం హయంలో ఇటుక బట్టీల నిర్వహణ గ్రామాలకు శాపంగా మారిందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కుంటల మట్టిని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అన్ని అనుమతులు తీసుకున్నకే మట్టిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మైనింగ్ ఏ.డి శ్యామ్యూల్ జాకబ్ వివరణ:అనుమతులు ఉన్నప్పటికి సమయపాల పాటించాలని అనుమతులు లేకుండా ఎక్కడైనా ఇటుక బట్టీల కోసం మట్టిని నిల్వ చేసిన వారిమీద చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏ.డి శామ్యూల్ జాకబ్ హేచ్చరించారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



**చిట్యాల జూన్ 20(ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఉన్న ప్రావీణ్యతను గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని భారతీయ విద్యా భవన్ అకాడమిక్ డైరెక్టర్ బండ రమాదేవి అన్నారు.నేడు శివనేనిగూడెం పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ సరిపడే అన్నీ నోటు పుస్తకాలను ఉచితంగా అందజేశారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే సహకారాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు తమ సపోర్ట్ అందిస్తున్నందుకు గాను ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్రా నరేందర్ రెడ్డి, గంగుల కృష్ణ,కొప్పుల ఉపేందర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# మూనెల్ల కోటా... అక్రమాల బాట...!

**బ్లాక్ మార్కెట్ కు తరలుతున్న పిడిఎస్ బియ్యం**

**డీలర్లే దళారులుగా మారుతున్నారా...?**

**వేములపల్లి లో 30క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత**



**మిర్యాలగూడ, జూన్ 20,(ప్రజాజ్యోతి):** పేదవారి కడుపులు నింపేందుకు.... బ్లాక్ దందా జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కూడా అక్రమమార్గం పడుతూ... దళారులు, బ్లాక్ దందారాయుళ్ల జేబులు నింపుతున్నాయనే ఆరోపణలు ఇటీవల ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి... అవి నిజమే అన్నట్లుగా అక్కడక్కడ పిడిఎస్ బియ్యం ను అక్రమంగా నిలువచేసిన, తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఈనెల ప్రభుత్వం ఏకంగా మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేస్తుండటంతో... అక్రమార్కుల పంట పండినట్లు అయిందని, కొన్నిచోట్ల రేషన్ డీలర్లే దళారులుగా మారి ప్రజలకు చేరాల్సిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి... తాజాగా మూడు రోజుల క్రితం వేములపల్లి మండలంలో సీలు గోనే సంచులలో వాహనం లో తరలిస్తున్న సుమారు 30క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం ను డ్రైవర్ తో సహా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పిడిఎస్ దందా మళ్లీ జోరందుకున్నదనే వ్యాఖ్యలు ఉపందుకున్నాయి. గతంలో మిర్యాలగూడ డివిజన్లో పిడిఎస్ అక్రమ దందా మూడు లారీలు,ఆరు బొలేరోలు అన్న చందంగా కొనసాగేది. అధికారులను మచ్చిక చేసుకుని నిత్యం టన్నులకొద్దీ బియ్యం అక్రమ రవాణా జరుగుతుండేది కాగా డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో అక్రమ దందాను కట్టడి చేయడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితో సహా కీలక నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. దాదాపుగా డివిజన్ లో అక్రమ పిడిఎస్ బియ్యం దందా తగ్గుముఖం పట్టింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుని దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు అందజేసేందుకు రంగం సిద్ధం చేసి అమలు చేసింది ఇక సన్న బియ్యం లబ్ధిదారులకు ఆగిపోయినట్లేనని అంతా భావించారు. కానీ దళారులు లబ్ధిదారులకు మాయమాటలు చెప్పి సన్న బియ్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నారని సమాచారం. గతంలో దొడ్డు బియ్యానికి లబ్ధిదారులకు 8 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసిన దళారులు సన్నబియానికి 15 రూపాయలు చెల్లిస్తామని ఆశ చూపి కొనుగోలు చేసి పక్కదారి పట్టిస్తున్నట్లు సమాచారం. రానున్న వర్షాకాలం, కరోనా పెరుగుతుందని భావించిన తెలంగాణ సర్కార్ జూన్ నెలలోనే ఏకంగా జూన్, జూలై ఆగస్టు కు సంబంధించిన మూడు నెలల కోట ఒకేసారి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో ఒక్కో లబ్ధిదారుడు ఆరుసార్లు వేలిముద్ర వేయాల్సి రావటంతో ప్రతి డీలరు రోజుకు 20, 30 మంది లబ్ధిదారులకు మించి ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో నిత్యం రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు బారులు తీరి నిల్చువలసిన దుస్థితి నెలకొంది. పరిస్థితిని గమనించిన ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి నెలకు ఒకసారి చొప్పున మూడుసార్లు వేలిముద్ర వేస్తే సరిపోతుందంటూ నిర్ణయించడంతో పంపిణీ కాస్త ఊపందుకుంది. ఇదే అదునుగా డీలర్లు దళారులుగా మారి అక్రమ వ్యాపారస్తులతో చేతులు కలిపి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రజల నుండి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల గూడూరు గ్రామంలో ఓ ఇంట్లో నిలువచేసిన రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా ఈనెల 17 న తెల్లవారుజామున వేములపల్లి మండలం మొల్లపట్నం నుండి టాటా వాహనంలో సుమారు 30 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా అక్కడి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో డ్రైవర్ తో సహా వాహనాన్ని అదుపులోకి తీసుకొని పరిశీలించిన పోలీసులు అవాక్కయ్యారు. వాహనంలో ఏకంగా సీలు వేసిన గోనె సంచులు తరలిస్తుండటంతో ఇవి నేరుగా డీలర్ షాపు నుండి తరలుతున్నట్లుగా ప్రాథమికంగా అంచనాకొచ్చారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఈ దందాకు సూత్రధారులు ఎవరనే విషయాన్ని కనిపెట్టే పనిలో ఉన్నారు. కాగా రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న వాహనంపై సమాచారాన్ని బయటకి పొక్కనీయకుండా పోలీసులు గోప్యత పాటించటం పై కీలక నిందితులను తప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ను వివరణ కోరగా బియ్యం పట్టుకున్న మాట వాస్తవమేనని, డ్రైవర్ ఒక్కడే దొరికారని మిగతా నిందితులపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. కానీ డ్రైవర్ పేరుతో సహా పూర్తి వివరాలు తెలిపేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి తిరిగి పిడిఎస్ అక్రమ దందా పుంజుకోకుండా కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం చెక్కుల పంపిణీ

**బీర్ల ఐలయ్య గారి చేతుల మీదుగా చెక్కుల అందజేత**



**ఆలేరు, జూన్ 20 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల అభ్యున్నతికి అమలు చేస్తున్న నేతన్న పొదుపు త్రిఫ్ట్ పథకం ( ఆర్ డి -2) కింద శుక్రవారం ఆలేరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వై ఎస్ ఎన్ గార్డెన్స్ ప్రాంగణంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని, అర్హులైన చేనేత కళాకారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా, కార్మికుల ఆర్థిక భద్రతకు త్రిఫ్ట్ పథకాన్ని కొనసాగిస్తోంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళిశాఖ ఏ డి అధికారులు, ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏ డి ఓ సాయి, సంతోష్, తదితర అధికారులు పాల్గొన్నారు. ఆలేరు పట్టణ పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్, పాము అనిత, ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, అమృతం నరసింహులు, రచ్చ హనుమంతు, బేతి శ్రీనివాస్, కటకం సత్యనారాయణ, భానుమతి, గాడిపెల్లి యాదగిరి, ఏల వెంకటేష్, చిట్టి మిల్ల సిద్ధులు, ఆంజనేయులు, గొట్టిపాముల రాజు, బిగ్గి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, చేనేత శాఖ మంత్రివర్యులకు, ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య మృతి బాధాకరం.....



**నడిగూడెం ,జూన్ 20, ప్రజా జ్యోతి:** మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పా చిన్న కొండయ్య అనారోగ్యంకి గురై శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు బొబ్బా భాగ్యరెడ్డి, బండారు కవిత రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యస్వంత్ కోదాడ నియోజకవర్గ నాయకులు కనగాల వెంకటరామయ్య,కనగాల నారాయణరావు,నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు బండారు వీరబాబు, ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్,ఉపాధ్యక్షులు నూకపంగు గురవయ్య,మండల యూత్ అధ్యక్షులు చెన్నకేసి గోపాలకృష్ణ, భూత్ అధ్యక్షులు పి నాగరాజు తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు.

## ఘనంగా మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అనంతగిరి,జూన్, 20(ప్రజాజ్యోతి)** నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అనంతగిరి మండల కేంద్రంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు గారు, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి , సీనియర్ నాయకులు దేగ కొండయ్య, మండల ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు గుర్రం వెంకటరెడ్డి, గౌరవ సభ్యులు బాపూజీ రెడ్డి, అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాగి నరేష్, కత్రం నాగేందర్ రెడ్డి, వాయిల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు, మండల కార్యదర్శి గద్దె రామారావు , మొగలాయకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి, మొగలాయి కోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు,మొగలైకోట మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, మండల కార్యదర్శి నెల్లూరి వెంకటప్పయ్య, మండల కమిటీ సభ్యులు మాగి



కనకయ్య,సీనియర్ నాయకులు హనుమంతు వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్, ఖానాపురం మాజీ సర్పంచ్ గాదె వెంకన్న, కృష్ణాపురం గ్రామ శాఖ కత్రం జ్ఞానేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కరిసే రాజు, కరిసే రవి, దండమూడి రవి ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మానసిక శారీరక వికాసానికి యోగాకు మించిన దివ్య ఔషదం మరేదీ లేదు





**మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజాజ్యోతి ):** మనిషి శారీరక,మానసిక వికాసానికి యోగాకి మించిన దివ్య ఔషధం మరిది లేదన్నారు మిర్యాలగూడ పట్టణానికి చెందినయోగాభ్యాసకుడు,ప్రముఖ న్యాయవాది తడకమళ్ళ రామ్ రంగారావు అన్నాడు. నలభయ్యేళ్లుగా యోగాభ్యాసం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. సర్వంగాసనం, భుజంగాసనం, మయూరాసనం, పవనముక్తాసనం, సర్పాసనం, శీర్షాసనం, హలాసనం, సుఖాసనంలో తనదైన శైలిలో నైపుణ్యం సాధించారు. అన్నింటికీ మించిజలయోగాన్యాసంలో దిట్ట. నీటిలో ఈత కొడుతూ యోగా విన్యాసాలు చేస్తూ నీటిపై తెలియాడడం ఆయన ప్రతిభాపాటవాలకు నిదర్శనం. మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగాసనాల కంటే మించిన దివ్య ఔషదం ఏది లేదని శారీరక, మానసిక వత్తిడుల నుండి విముక్తి పొందాలంటేయోగా అభ్యాసం అనివార్యమని, ప్రతి ఒక్కరూ యోగ అభ్యసించాలని కోరారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలంటూ

సమ్మె నోటీస్ అందజేసిన ఆశా వర్కర్స్



**మిర్యాలగూడ, జూన్ 20, (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఆశ వర్కర్లు పట్టణంలోని బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమ్మె నోటీస్ ను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకోవాలని కోరారు. ఆశ వర్కర్లను మూడవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలుఇవ్వాలని దేశవ్యాప్తంగా ఒకటే పని విధానాన్ని అమలు చేయా లని కోరారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగలక్ష్మి, మల్లేశ్వరి, నిర్మల, వసంత, పిచ్చమ్మ, జాహీథా, మహిమూదా, సుజాత, సుభాషిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బుర్కచర్లలో కుక్కల దాడి పది గొర్రె పిల్లలు మృతి



**మోతె జూన్ 20(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం కుక్కల దాడి చోటు చేసుకుంది. బుర్కచర్ల గ్రామానికి చెందిన జెట్టి రామయ్య,జెట్టి శ్రీను,జెట్టి లింగయ్య, నిమ్మరబోయిన గంగయ్యలకు చెందిన గొర్రెలను మేపుతుండగా, అనుకోని విధంగా కుక్కలు దాడికి దిగాయి. ఈ ఘటనలో కొంత కాలంగా పెంచుకుంటున్న గొర్రెలలో పది గొర్రె పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఇంకా కొన్ని గొర్రెలు గాయాలతో బాధపడుతున్నాయి. గ్రామస్థులు వెంటనే స్పందించి కుక్కలను తరిమికొట్టారు. నష్టపోయిన యాదవ బిడ్డలకి న్యాయం చేయాలని కోరారు..

# ఘనంగా ఉత్తమ్ పుట్టినరోజు వేడుక.



**మునగాల జూన్ 20 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ , పౌరసరఫరాల శాఖ మంత్రి హుజూర్నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్న ప్రజల నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రెడ్డి ,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పనస చింతకాయల నాగరాజు, మండవ శ్రీనివాస్(ఆర్.ఎం.పి), మండవ శ్రీనివాస్ కాసర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ కు ప్రభుత్వ అనుమతులు లేవు



**చండూరు జూన్ 20 ( ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సి బి ఎస్ ఇ పాఠశాలకు విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేనందున తల్లిదండ్రులు ఎవరు తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పవద్దని, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని మండల విద్యాధికారి పూటుకూరు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎంఈఓ పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించి సి బి ఎస్ ఇ పాఠశాలకు కావల్సిన ప్రభుత్వ అనుమతులు లేవని, భవిష్యత్తులో విద్యార్థులకు స్టడీకండక్ట్ సర్టిఫికెట్లు, టీసీలకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు తెలియజేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

ఆలేరు పట్టణంలో ర్యాలీగా వెళుతున్న ఎన్సిసి విద్యార్థులు




**ఆలేరు, జూన్ 20( ప్రజాజ్యోతి):** యోగ శారీరక వికాసానికే కాక మానసిక ప్రశాంతతకు కూడా దోహదపడుతుందని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. మంజుల అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఎన్సీసి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు పట్టణంలో యోగా అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సీసి అధికారి దూదల వెంకటేశ్ మాట్లాడుతూ, యోగాను ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ అంగీకరిస్తూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటున్నాయి. యోగ సాధన వల్ల శారీరకంగా ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండగలగడం సాధ్యమవుతుంది. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల వ్యక్తిగతంగా ఎంతో మేలు కలుగుతుంది"అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే థీమ్‌తో జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. రేపు, జూన్ 21న పాఠశాల ఆవరణలో ఎన్సీసి ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎన్సీసి కాడేట్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యోగా ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు దాన్ని ఆచరణలోకి తీసుకురావాలనే సందేశాన్ని ఈ ర్యాలీ ద్వారా అందించారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట రూరల్ జూన్ 20(ప్రజాజ్యోతి):**విద్యార్థులకు బ్యాగులు అందజేయడం అభినందనీయమని మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని తాళ్ల ఖమ్మం పహాడ్ గ్రామంలో మూడు ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన మండవ వీరాంజనేయులు కుమారుడు మండవ రియాన్స్ గౌడ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసి మాట్లాడారు.విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు.అనంతరం వీరాంజనేయులు దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం యాకయ్య,మండవ సైదులు,కొండ మల్సూర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప సభ



నాంపల్లి, జూన్,20(ప్రజా జ్యోతి):వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప సభ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కులి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఈ పథకం అమలు చేస్తుందన్నారు. అర్హులైన పేద ప్రజలకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రపంచంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా నాలుగో స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కిందన్నారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా రైతుని రాజుని చేస్తూ ధరలు పెంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి.

-కొప్పులజైపాల్ రెడ్డి



మునగాల, జూన్ 20 (ప్రజా జ్యోతి):-దరాష్ట్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు, గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నారాయణ గూడెం గ్రామ శాఖ నూతన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన 17 నెలల కాలంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డిల సారథ్యంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అభివృద్ధిని ఒకవైపు సంక్షేమ కార్యక్రమాన్ని మరొకవైపు పరుగులు పెట్టిస్తుందని, కావున క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కృషి చేయాలని అన్నారు, ఈ సందర్భంగా నారాయణ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా అధ్యక్షుడిగా అన్నం గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పల్లె సాగర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడ్డం లింగరాజు ,కుంభజడ నాగేశ్వరరావు, గోపిరెడ్డి సైదిరెడ్డి కార్యదర్శులుగా కాసాని లింగయ్య, మిట్టగనుపుల మధుసూదన్, లంజేపల్లి జోజయ్య, కోశాధికారిగా మిట్టగనుపుల రామయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.

# అనుమతులు లేని వరి విత్తనాలను సీజ్ చేసిన అధికారులు




గరిడేపల్లి,జూన్ 20(ప్రజా జ్యోతి): ఎలాంటి అనుమతులు,లైసెన్స్ లేకుండా వరి విత్తనాలను అమ్ముతున్న వ్యాపారిని పట్టుకొని అధికారులు సీజ్ చేశారు.ఈ సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం చేవారిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన తిప్పన రామ్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి మిర్యాలగూడ శివారులోని తుమ్మడం గ్రామానికి చెందిన కొంతమంది అనుమతులు లేని వరి విత్తనాలను ఆటో లో తీసుకువెళుతుండగా నేరేడుచర్ల పట్టణ శివారులో పోలీసులు పట్టుకున్నారు. విషయంపై ఆరా తీయగా అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిసిందని,దీంతో గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్,హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు ఆధ్వర్యంలో చేవారిగూడెం గ్రామానికి వెళ్లి తిప్పన రామ్ రెడ్డి కి చెందిన గోదాంలో అనుమతులు లేకుండా ఉన్న 150 బస్తాల వరి విత్తనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి,సిఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వరి విత్తనాలను ఎవరైనా అమ్మిన అలాగే నకిలీ వరి విత్తనాలు విక్రయించిన విత్తన యాక్టు ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వారి వెంట నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, గరిడేపల్లి ఏఎస్ఐ జగన్నాథం, జమిందార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉ పుట్టినరోజు వేడుకలు



అనంతగిరి, జూన్, 20(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్సు శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి , దేగ కొండయ్య, బోడపుడి సత్యనారాయణ, సాదే కోటేశ్వరరావు, కీత లక్ష్మీనారాయణ, దేవపంగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## హాలియా ఎస్ ఐ గా సాయి ప్రశాంత్ బాధ్యతల స్వీకరణ




హాలియా, జూన్20(ప్రజా జ్యోతి) బీ హాలియా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సాయి ప్రశాంత్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేస్తున్న దేవి రెడ్డి సతీష్ రెడ్డి పదోన్నతితో హాలియా సీఐగా కొనసాగుతున్నారు. తాజా బదిలీతో తిప్పర్తి నుండి హాలియా కు సాయి ప్రశాంత్ బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ సాధారణంగా స్వాగతం పలికారు.

## నీటి సంరక్షణ అందరి బాధ్యత



హాలియా, జూన్20(ప్రజా జ్యోతి) : భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కేంద్ర జల సంఘం (సెంట్రల్ వాటర్ కమిటీ) నోడల్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా మండలంలోని శ్రీనాథపురం, మారేపల్లి, అన్నారం,ముక్కామల, చల్మారెడ్డి గూడెం, యాచారం, కొత్తపల్లి, కొరివేని గూడెం తదితర గ్రామాల్లో నిర్మించిన భూగర్భ జలాల నిల్వల పెరుగుదల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం ద్వారా మానవాళి జీవనోపాధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటిలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో ఏపీ డి బాలకృష్ణ మండల అభివృద్ధి అధికారి సుజాత ఏపీవో ప్రవీణ్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు నరసింహ చారి, సబితా, కాశయ్య, వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలి

బాలికా సాధికారిత పై అవగాహన సదస్సు లో
ఐసిడిఎస్ పి ఓ రేఖల మమత



**మిర్యాలగూడ,జూన్ 20, (ప్రజాజ్యోతి):** బాల్య వివాహాలకు బాలికలే ధైర్యంగా అడ్డుకట్ట వేయాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబీవీ)లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సాధికారితపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యల గురించి బాల్యవివాహాల నివారణ అంశాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు,అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, ఆ విధంగా కాకుండా సరయిన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించారు. బాలికలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించారు పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొంది, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐసిపిఎస్ నుండి వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నంబర్ 1098 గురించి, పిల్లలపైన లైంగిక నేరాల నుండి రక్షణ (పోక్సో)చట్టం గురించి, మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.రాధిక కెజిబివి ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, కె.నాగమణి, ఆర్.పద్మ, అరుణ, మహేశ్వరి, దుర్గ, శోభారాణి, విజయ నిర్మల, మిర్యాలగూడ జడ్పి బాలికల ఉన్నత పాఠశాల టీచర్ ప్రవంతి ఎఎన్ఎం కె.భవాని, ఆశా వర్కర్స్-వెంకటరమణ, రుక్మిణి, అరుణ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అవంతిపురం అంగన్వాడీ టీచర్ అంజలి బాలికలు పాల్గొన్నారు.

## జాతి గర్వించే మహనీయులు బాబు జగ్జీవన్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

35 ఏండ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ
మంద కృష్ణకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం
పసునూరులో ఎమ్మెల్యే మందుల సామెల్, మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా మహనీయుల విగ్రహావిష్కరణ
తన స్వాగతం పలికిన పసునూరు గ్రామ ప్రజలు
ఆటపాటలతో ఉర్రూతలూగించిన బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దె రామ నరసయ్య



**నాగారం జూన్ 20,(ప్రజా జ్యోతి):** బాబు జగ్జీవన్ రావ్.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్లు వింటే కోట్లాదిమందికి ధైర్యం అని, ఆ మహనీయుల విగ్రహాలు చూస్తే చాలు ఎంతోమందికి భరోసా అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామందిర్ అధ్యక్షులు ఉత్సవాల కమిటీ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ మల్లెపాక అనిల్ కుమార్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై గ్రామంలో ర్యాలీగా వెళ్లి మహనీయుల విగ్రహాల ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాబు జగ్జీవన్ రావ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికి మార్గ నిర్దేశం చేసిన అంబేద్కర్ కళ్ళ సహకారానికి అందరు కృషి చేయాలన్నారు. ఆ మహనీయుల ఆశయాల 35 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సి వర్గీకరణ అని అన్నారు. భారతదేశం, ప్రజలు, భవిష్యత్తు తరాల కోసం రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడినయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం అజరామరం అని అన్నారు. మాదిగ జాతి అస్తిత్వం కోసం, వృద్ధులు వికలాంగులు పిల్లలు సబ్బండ వర్గాల అభివృద్ధికి అశేష కృషిచేసిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతికి గర్వకారణం అని ఎమ్మెల్యే అన్నారు. మన దేశానికి రాజ్యాంగం అంటే గుర్తొచ్చేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ దేశానికి స్వాతంత్రం అంటే గుర్తొచ్చేది గాంధీ అని ఎవరి పాత్ర వాళ్లకు ఉన్నది అని చెప్పారు. ఈ దేశానికి సేవ చేసిన ప్రముఖుల్లో జ్యోతిరావు పూలే దంపతులు,బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగంలో జగ్జీవన్ రావు ప్రముఖమైన పాత్ర సుదీర్ఘ కాలమైన పాత్ర పోషించి సేవ చేశారని అన్నారు. మనందరికీ చదువు అనే ఆయుధాన్ని అక్షరాన్ని ఇచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను కూడా భవిష్యత్తు రోజుల్లో ప్రతి పల్లెలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమాలను మందకృష్ణ మాదిగ ప్రజల ముందు వివరంగా చెప్పి ఎమ్మార్పీఎస్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ప్రజాయుద్ధ ఒక ఏపూరి సోమన్న గిద్దె గళం రామనరసన్న ఆటపాటలతో ప్రజలను ఉర్రూతలుగించారు.ఈ కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న, వాగ్గయకారుడు గిద్దె రామ నరసన్న, బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు గందమల్ల యాదగిరి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, చిన్న శ్రీరాములు, చిప్పల పల్లి మల్లేష్, శ్రీరాముల అయోధ్య, పాల్వాయి బాలయ్య, కొండగడుపుల శ్రీను, మల్లెపాక కిషోర్,ఏతాకుల రాజయ్య,తోడుసు లింగయ్య, బిక్కి శ్రీను, సోమన్న, బొజ్జ సైదులు, డాక్టర్ సైదులు, పంది శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు వివిధ మండలాల ఇన్చార్జులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల జూన్ 20(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణానికి చెందిన కార్ డ్రైవర్ మహమ్మద్ ఇస్మాయిల్ ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో శుక్రవారం నాడు చిట్యాల కార్ అసోసియేషన్ తరఫున ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు 17 వేల రూపాయల ఆర్థిక సాయం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భవిష్యత్తులో అసోసియేషన్ తరఫున సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రవరం లింగ స్వామి, ఉపాధ్యక్షులు అమ్మరోజు వెంకన్న, నిరంజన్,విఠల్,కన్నేబోయిన శ్రీను, బూడిద శేఖర్,ఎస్ కే ఇబ్రహీం, అమరోజు మదన్,మేకల వెంకన్న, ఎస్కే జావీద్,జిట్టా వెంకన్నజిట్టా దశరథ,పురం ప్రశాంత్,ఉయ్యాల రాజు,పోకల ఉదయ్,పిల్లి శ్రీకాంత్, ప్రసాద్,జిట్టా సాయి,కర్రె లింగస్వామి,ఉయ్యాల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



**చండూరు జూన్ 20 (ప్రజా జ్యోతి)** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు నీ చండూరు మండలం ఉడతలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కావలి శ్రీశైలం కు చెక్కును శుక్రవారం రోజు తాజా మాజీ ఉపసర్పంచ్ గంట తులసయ్య, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుషిపాక శంకర్, కావలి సురేష్, కావలి పురుషోత్తం, మెరుగు ఎల్లయ్య బండమీది నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణ పై అప్రమత్తంగా ఉండాలి.

-తాసిల్దార్ రామకృష్ణారెడ్డి





**మునగాల జూన్ 20 (ప్రజా జ్యోతి):**-మండల వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు డయేరియా పై అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో డయేరియా వ్యాప్తి చెందకుండా మండల అధికారులందరూ శాఖలవారీగా అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీని దయాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, మెడికల్ ఆఫీసర్స్ రేపాల, మునగాల ప్రాథమిక వైద్యాధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకోవాలి





**సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా లేకపోవడం వల్ల శిశు మరణాలు సంభవించేందుకు అవకాశాలు ఉంటాయి**

**గ్రామీణ ప్రాంత మహిళల్లో వీటి పట్ల అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ జూన్ 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా లేకపోవడం వల్ల శిశు మరణాలు సంభవించేందుకు అవకాశాలు ఉన్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంత మహిళల్లో వీటి పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దేవరకొండ డివిజన్ పరిధిలో సంభవించిన శిశు మరణాలపై ప్రమాదం ఎక్కువగా ఉండే ప్రసవ కేసులను పరిశీలించినట్లయితే వెంట వెంటనే గర్భం దాల్చడం వల్ల పుట్టబోయే బిడ్డ సరైన విధంగా పుట్టకపోవడం, బరువు తక్కువగా పుట్టడం, ఇతర అవలక్షణాలతో పుట్టడం, లేదా అనారోగ్యంతో పుట్టడం వల్ల పుట్టిన తర్వాత మరణించేందుకు ఆస్కారాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఇలాంటివి సంభవించకుండా ఉండేందుకు గాను గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు, తల్లిదండ్రులు, అత్తమామలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా ఉండే విధంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించేలా చూడాలని, అదేవిధంగా పౌష్టికాహార లోపం కారణంగా పుట్టిన శిశువు మరణించేందుకు అవకాశాలు ఉన్నందున సరైన పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. పౌష్టికాహారం విషయమై ఇది వరకే దేవర కొండ ప్రాంతంలో పోషణ అభియాన్ సందర్భంగా ఏలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో ప్రదర్శనల తో సహా వివరించడం జరిగిందని చెప్పారు. అయినప్పటికీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ,ఏ ఎన్ ఎం లు ఇల్లిల్లు తిరిగి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఎక్కడైనా శిశు మరణాలు సంభవిస్తే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఇకపై సబ్ సెంటర్ వారీగా తాను సమీక్ష నిర్వహిస్తానని, సబ్ సెంటర్ వారీగా వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని, శిశు మరణం లేదా మాతృ మరణం సంభవిస్తే అందుకు గల కారణాలన్నింటిని అధ్యయనం చేసి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త మాతృ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ కె .నాగమల్లేశ్వర్



**చండూరు జూన్ 20 (ప్రజా జ్యోతి)** చండూరు మండలం బోడంగిపర్తి గ్రామ పంచాయతి లో మహాత్మా జ్యోతిరావు పులే ప్రైమరీస్కూలు, ఉన్నత పాఠశాల ను స్పెషల్ ఆఫీసర్ కె.నాగమల్లేశ్వర్, మండల అభివృద్ధి అధికారి బి. యాదగిరి సందర్శించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మట్లాడటం జరిగింది. అలాగే బిసి హాస్టల్ ను సందర్శించి కూరగాయలు, వంటలు, బియ్యం తనఖి చేశారు. అనంతరం గ్రామ పంచాయతి నర్సరీ తనఖి చేయడం జరగినది. వీరితోపాటు బోడంగిపర్తి పంచాయతీ కార్యదర్శి జి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు




**మఠంపల్లి జూన్ 20 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటాయి. శుక్రవారం మఠంపల్లి ప్రధాన కూడలిలో ఇందిరా గాంధీ విగ్రహం ముందర మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఇట్టి కార్యక్రమంలో కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే రాష్ట్రంలో గుర్తొచ్చే మొట్టమొదటి నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి అని హుజూర్నగర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ జరగని అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పరుగులు పెడుతుందని ఆయన నాయకత్వం తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజాసేవలో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని నిండు మనసుతో ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు, రోగులకు స్వీట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు, బీసీ సంఘం నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు వల్లపుదాసు మహేష్ గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన :ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం



**నిడమనూరు, జూన్ 20(ప్రజాజ్యోతి ):**నిడమనూరు కేజీబీవీ స్కూల్లో మిషన్ వాత్సల్య పథకంపై( గర్ల్ చైల్డ్ ఎమ్ గవర్నమెంట్..ఆఫ్ చైల్డ్ డిపార్ట్మెంట్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం) విధ్యార్థినిలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం మాట్లాడుతూ పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై,కౌమారదశ వ్యక్తిగత పరిశుభ్రత హెల్ప్ లైన్ నెంబర్స్ 1098,100,181 చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ మేనరిక వివాహాల వల్లన కలిగే నష్టాల గురించి న్యూట్రిషన్, హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత,సీజనల్ వ్యాధుల గురించి జాగ్రత్తలపై పిల్లలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు సైదా బేగం, ముకుందాపురం ఫరీదా బేగం, ఐ సి పి ఎస్ మహేష్, హెల్త్ డిపార్ట్మెంట్ మేరీ స్టెల్లా ఏఎన్ఎం సుమలత, కేజిబివి స్కూల్ ఎస్ ఓ పద్మారాణి, అశ్విని, జ్యోతి ,షహీన్, సుల్తానా ,అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆశా వర్కర్ సుశీల, కిషోర బాలికలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**చండూరు జూన్ 20(ప్రజా జ్యోతి)** చండూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలల యొక్క చట్టాలపై, సమస్యలపై బాల్యవివాహాలపై, ఫోక్స్ చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్ తేజశ్రీ , జె యాదమ్మ , సూపర్వైజర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంధ్య బ్లేస్సి మెడికల్ ఆఫీసర్ పి హెచ్ సి , సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్, కస్తూర్బా గాంధీ సిబ్బంది, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## శస్త్ర చికిత్స కోసం రూ. 2లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత:నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**నిడమనూరు జూన్ 20(ప్రజాజ్యోతి):** మండలంలోని బంకాపురం గ్రామానికి చెందిన శిలివేరు ధనలక్ష్మి భర్త కోటయ్యదంపతులు అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ అవసరమై నిమ్స్ హాస్పిటల్లో చేరడం జరిగింది. స్థానిక నాయకులు, నల్లగొండ ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి కోటి దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కోసం రూ.రూ. 2లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈసందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు బాధిత కుటుంబానికిఎల్ఓసి చెక్కును నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి అందజేసినట్లు తెలిపారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి కి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

**నిడమనూరు, జూన్ 20(ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టం-2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని బంకాపురం , నిడమానూరు గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు. నిడమానూరు మండలంలో మొత్తం 2027మంది రైతులు పలు సమస్యలపై దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ -193, పెండింగ్ మ్యుటేషన్- 39,డిఎస్ పెండింగ్ -8,విస్తీర్ణం సవరణ-



179,భూమి స్వభావం-27 ,పట్టాదారుని వివరాలు- 10, నిషేధిత జాబితా- 38, అసైన్ మెంట్ 532, ఓఆర్ సి- 2,ఫౌతి-83,పివోటి- 694, సాధాబైనమ-186, ఇతరములు -36, దరఖాస్తులు అందినాయి. ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమారయ్య, కోండ్రాశ్రీనివాస్ రెడ్డి,జంగిలి రామయ్య, నిడమనూరు డిటి మల్లికార్జున్, ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్, బి సైదులు, జే. ఈశ్వర్ , బి.ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు

# మోతె లో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు....



**మోతె జూన్ 20 (ప్రజాజ్యోతి):** పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం మోతె మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి. కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు వీరన్న మాట్లాడుతూ.... ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ రామిరెడ్డి , సర్వారం మాజీ సర్పంచ్ ఇందిరా పురుషోత్తం,బొక్క ఎల్లారెడ్డి, సురకంటి హనుమారెడ్డి, అయితే బోయిన వెంకన్న, బొడ్డు నరసయ్య, కారింగుల కనకయ్య,గురిజాల వెంకన్న, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువత, పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# చెన్నాయి పాలెం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మఠంపల్లి జూన్ 20 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ ఆదేశానుసారం రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నాయి పాలెం తాజా మాజీ సర్పంచ్ బానోతు నాగు నాయక్,ఉమ్మడి చెన్నాయిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా నాగు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ పున్న నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా రవీందర్ నాయక్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ నాయక్,గ్రామ యూత్ అధ్యక్షులు బానోత్ సతీష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు భూక్యా గోవర్ధన్ నాయక్, భూక్యా రవి నాయక్,బానోతు నరసింహ నాయక్,లక్ష్య నాయక్, మంగిరాం నాయక్ రాగ్య నాయక్,విష్ణు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల :** సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని లింగంపేట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం, దగ్గు ,సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని,డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.

# ఆడపులిపేరు క్లీంకారా...

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. మెగా గారాల పట్టి 'క్లీంకార' బర్త్ డే సందర్భంగా హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటిలో ఓ ఆడపులికి 'క్లీంకార' పేరు పెట్టారు. ఈ సందర్భంగా టైగర్ ఎన్‌క్లోజర్ వద్ద కూతురు క్లీంకారతో కలిసి దిగిన ఫోటోను ఉపాసన తాజాగా.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జూ పార్కు సిబ్బందికి థాంక్స్ చెప్పారు ఉపాసన. జూలోని ఓ ఆడపులికి తన కూతురి పేరు పెట్టినట్లు చెప్పారు. 'ఏడాది క్రితం ఇది కేవలం ఓ చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు ఇది ఒక ఉల్లాసభరితమైన ఆడపులి. దానికి మా కుమార్తె క్లీంకార పేరు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన హైదరాబాద్ జూ సిబ్బందికి థాంక్స్. వన్యప్రాణులు అడవికే సొంతం. అయినా వాటిని సంరక్షించేందుకు మేము సపోర్ట్ చేస్తాం. దయ, ధైర్యం, కరుణతో పెరగడం ఇక్కడ ఉంది.' అంటూ రాసుకొచ్చారు.

**క్లీంకార' బర్త్ డే స్పెషల్**

తన కుమార్తె 'క్లీంకార' రెండో బర్త్ డే సందర్భంగా పాపతో కలిసి జూపార్కుకు వెళ్లిన ఉపాసన.. జూలోని వివిధ జంతువుల ఎన్‌క్లోజర్స్ వీక్షించారు. ఆ తర్వాత జూపార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటి పోషణకు అవసరమైన డబ్బులను చెక్కు రూపంలో జూ పార్క్ డైరెక్టర్ డా.సునీల్ హిరేమత్‌ను సంప్రదించి అందజేశారు. శుక్రవారం తమ గారాల పట్టి క్లీంకార బర్త్ డే సందర్భంగా.. జూలోని ఓ ఆడపులికి ఆమె పేరు పెట్టారు. దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు ఉపాసన. 2012లో రామ్ చరణ్, ఉపాసన వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత వారికి కుమార్తె 'క్లీంకార' పుట్టింది. ఇప్పటివరకూ చిన్నారి ఫేస్ రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు. అప్పుడప్పుడూ చరణ్ చిన్నారిని ఎత్తుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. 'క్లీంకార' పూర్తి ఫేస్ మాత్రం రివీల్ కాలేదు. ఇప్పుడు కూడా ఉపాసనతో 'క్లీంకార' ఉండగా.. పాప్ ఫేస్ పూర్తిగా కనపడకుండా ఫోటోలు పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఇవి వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే.. రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు డైరెక్షన్‌లో 'పెద్ది' మూవీ చేస్తున్నారు.

# విశాఖలో రికార్డుల యోగ

**విశాఖపట్టణం :** చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు.

# థాయ్‌లాండ్‌లో కొడుకు పెళ్లి.. ఏసీబీ కస్టడీకి నూనె శ్రీధర్..

**హైదరాబాద్ :** కాళేశ్వరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీకి తీసుకొని విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కరీంనగర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నటువంటి శ్రీధర్ నివాసం కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు పది రోజుల క్రితం సోదాలు నిర్వహించి రూ. 200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు. అంతేకాకుండా కుమారుడి వివాహం థాయిలాండ్‌లో చేయగా రిసెప్షన్ హల్దీ ఫంక్షన్స్ రిసార్టుల్లో పలు హోటల్స్ లలో నిర్వహించారు. అధికారులు గుర్తించినటువంటి ఆస్తుల్లో తెల్లాపూర్